షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 1  సంచిక : 333  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  గురువారం 31 అక్టోబర్ 2024  పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## భారత్‌లో కింగ్ చార్లెస్ దంపతుల సీక్రెట్ పర్యటన

- వెల్‌నెస్ కేంద్రంలో థెరపీ చికిత్సలు..!
- బెంగళూరులో నాలుగు రోజులు రహస్యంగా గడిపిన కింగ్ చార్లెస్ దంపతులు
- వెల్నెస్ ట్రీట్‌మెంట్ కోసం ఎస్ఐహెచ్ఎచ్‌సీకు రాక
- ప్రైవేటు పర్యటన కావడంతో హంగూ ఆర్భాటం లేకుండా గడిపిన వైనం
- సింహాసనాన్ని అధిష్టించకముందు తొమ్మిదిసార్లు ఈ కేంద్రాన్ని సందర్శించిన కింగ్ చార్లెస్

# తెలంగాణ నుంచే మోదీపై యుద్ధం

- గాంధీ కుటుంబం మాట ఇస్తే నెరవేర్చి తీరుతుంది
- సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు
- గాంధీ కుటుంబం హామీ శిలాశాసనమేనని వ్యాఖ్య
- గాంధీ కుటుంబం హామీ ఇస్తే అది వంద శాతం నెరవేరుతుంది
- అందరూ కష్టపడితేనే తనకు ఈ బాధ్యత వచ్చిందన్న సీఎం
- కుల గణనపై అవగాహన సమావేశంలో రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- పార్టీ అజెండాతోనే ప్రజల్లోకి వెళ్లాం
- పార్టీ విధానాన్ని అమలు చేయడమే ప్రభుత్వ విధానం



హైదరాబాద్

తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడుతుందని సామాజిక, ఆర్థిక రాజకీయ కులగణన చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. సెప్టెంబర్ 17న తుక్కుగూడ సభలో సోనియాగాంధీ గారు కూడా తెలంగాణ ప్రజలకు మాట ఇచ్చారు. రాజకీయాల్లో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, అడ్డంకులు వచ్చినా ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చడంలో సోనియమ్మ సఫలీకృతం అయ్యారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసి ఇచ్చిన మాట నెరవేర్చారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి గాంధీ కుటుంబంపై పొగడ్తల వర్షం కురిపించారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే హరిహరాదులు అడ్డు వచ్చినా అది నెరవేర్చి తీరుతుందని వ్యాఖ్యానించారు. గాంధీ కుటుంబం హామీ ఇస్తే అది వంద శాతం - మిగతా3లో



## ఏం చేసినా ప్రతిపక్ష నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారు

- కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు చెల్లిస్తోందన్న మంత్రి
- ఇబ్బంది ఉన్నా... మేనిఫెస్టోలో ప్రకటించని హామీలూ అమలు చేస్తున్నామన్న మంత్రి

హైదరాబాద్

కులగణన చేపట్టాలని ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్న మంత్రి రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తూనే ఉన్నారని... అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు - మిగతా3లో

## ఇప్పటికప్పుడు ఎన్నికలు వచ్చినా.. బీఆర్ఎస్‌కు వంద సీట్లు

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు
- పక్కనున్న వాళ్లు తనను ఫినిష్ చేయకుండా రేవంత్ రెడ్డి జాగ్రత్త పడాలి
- రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకోవాలని సూచించిన హరీశ్ రావు
- మూసీ సుందరీకరణకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదని వెల్లడి
- రియల్ ఎస్టేట్ వ్యాపారానికి, పేదల ఇళ్ల కూల్చివేతకు వ్యతిరేకమన్న హరీశ్ రావు

హైదరాబాద్

ఇప్పటికప్పుడు రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌కు వంద సీట్లు వస్తాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన బుధవా రం మీడియాతో చిట్‌చాట్ నిర్వహిం చారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష అని స్పష్టం చేశారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదని.. - మిగతా3లో



## తుదిదశకు కాళేశ్వరం విచారణ

- నిర్ణయాలు, అధికారిక వ్యవహారాలు, ప్లానింగ్, డిజైనింగ్, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి అన్ని వివరాలనూ సేకరించిన విచారణ కమిషన్
- కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్‌కు కీలకమైన ఆధారాలు లభించాయని అన్ని వేళ్లూ కేసీఆర్ వైపే చూపిస్తున్నాయన్న ప్రచారం



కరీంనగర్

తెలంగాణలో న్యాయవిచారణలు కీలక దశకు చేరుకుటున్నాయి. కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్‌కు కీలకమైన ఆధారాలు లభించాయని అన్ని వేళ్లూ కేసీఆర్ వైపే చూపిస్తున్నాయన్న ప్రచారం ఊపందుకుంటోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలక బాధ్యతలు నిర్వహించిన నల్లా వెంకటేశ్వర్లు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ముఖ్యమైన ఫైళ్లను న్యాయ విచారణ కమిషన్ చైర్మెన్ జస్టిస్ పీసీ ఘోష్‌కు అందజేశారు. గతంలోనూ ఆయనను కమిషన్ పిలిచి ప్రశ్నించింది. ఇప్పుడు ఆయన ఒక్కటి కూడా దాచుకోకుండా పూర్తి వివరాలు ఇచ్చినట్లుగా చెప్పుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రతి నిర్ణయం కేసీఆర్‌దేనని ఇప్పటి వరకూ విచారణకు హాజరైన అధికారులు చెబుతూ వచ్చారు. నిర్ణయాలు, అధికారిక వ్యవహారాలు, ప్లానింగ్, డిజైనింగ్, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి అన్ని - మిగతా3లో



## వ్యూహం మార్చిన బీజేపీ

- ఈసారి ఎక్కువ ర్యాలీల్లో ప్రచారం చేసేది మోదీ కాదు
- ప్రచారబరిలోకి మహాయుతి కూటమి, మహా వికాస్ అఘాడి అగ్రనేతలు
- 50కి పైగా బహిరంగ సభల్లో బీజేపీ అగ్రనేతలు పాల్గొనేందుకు సన్నాహాలు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు ప్రముఖులు



పాఠకులకు, ప్రచురణకర్తలకు, శ్రేయోభిలాషులకు


**దీపావళి శుభాకాంక్షలు**

**సెలవు**

నేడు దీపావళి పండుగ సందర్భంగా పత్రిక కార్యాలయానికి సెలవు కావున శుక్రవారం సంచిక వెలువడదు పునర్దర్శనం శనివారం.

# షణ్ముఖ వెలుగు కథనం ఎఫెక్ట్
# వనపర్తి ఎక్సైజ్ అధికారి ప్రభు వినయ్ సస్పెండ్

## షణ్ముఖ వెలుగు వార్త కు స్పందించిన ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్
## రాచాల యుగేందర్ ఫిర్యాదు లతో స్పందించిన ఎక్సైజ్ కమిషనర్



OFFICE OF THE COMMISSIONER, PROHIBITION & EXCISE,
TELANGANA: HYDERABAD

Cr.No.2543/2024/CPE/A2    Dated: 30-10-2024

Sri E. Sridhar, I.A.S.,
Commissioner, Prohibition & Excise
**

Sub: P.Ss.- Prohibition & Excise – Sri K. Prabhu Vinay Kumar, P&ES/DPEO, Wanaparthy – Allegations of unauthorized absence – Placed under suspension – FAC arrangements – Orders - Issued.

Ref: 1. CPE Cr.No.2543/2024/CPE/A2, dt.7-10-2024
2. G.O.Rt.No.393, Rev.(Vig.II) Dept., dt.28-10-2024
**

In the G.O.2nd cited, Government issued orders placing Sri K. Prabhu Vinay Kumar, P&ES/DPEO, Wanaparthy under suspension with immediate effect on allegations of indiscipline, dereliction of duty and unauthorized absence.

In light of above, Sri B. Srinivas, Asst.Prohibition & Excise Superintendent, Enft. Mahbubnagar is placed in Full Additional Charge of the post of District Prohibition & Excise Officer, Wanaparthy, on administrative grounds, until further orders.

Sd/- N.A. Ajay Rao,
For Commissioner, Prohibition & Excise

To
Sri B. Srinivas, Asst.Proh & Excise Superintendent (Enft.) Mahbubnagar.
(through AC (Enft.) Mahbubnagar)
Copy to AC (Enft.) Mahbubnagar
Copy to DC, Mahbubnagar
Copy submitted to the Principal Secretary to Government, Revenue (CT & Excise) Department, Telangana, Hyderabad

// Attested //

Asst.Secretary

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబరు 30** షణ్ముఖ వెలుగు కథనానికి స్పందించిన వనపర్తి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభు వినయ్ ని సస్పెండ్ చేస్తూ ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు. వివరాల్లోకి వెళితే ప్రభు వినయ్ కుమార్ గత నాలుగు నెలల నుంచి విధులకు హాజరు కాకుండా,హాజరు రిజిస్టర్ ఫైళ్లను ఇంటి వద్దకే తెప్పించుకుని సంతకాలు చేస్తూ జీతం తీసుకుంటున్నాడని సర్వీస్ రిజిస్టరు లో పుట్టినతేదీ మార్చుకుని చట్ట విరుద్ధంగా సర్వీస్ పొడిగించు కోవడంతో పాటు సీనియారిటీ లిస్టులో అక్రమాలకు పాల్పడ్డారని బిసి పొలిటికల్ జెఎసి చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ వనపర్తి జిల్లా కలెక్టర్,ఎక్సైజ్ కమిషనర్ మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీ కి ఫిర్యాదు చేయడంతో ప్రభు వినయ్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపిన అధికారులు అతనిని బుదవారం సస్పెండ్ చేశారు.తన ఫిర్యాదుపై స్పందించి ప్రభు వినయ్ ను సస్పెండ్ చేసిన ప్రభుత్వానికి ఈ సందర్భంగా రాచాల యుగంధర్ కృతజ్ఞతలు తెలిపారు.



# పకడ్బందీగా సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేయాలి





**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 30:** జిల్లాలో నిర్వహించనున్న సమగ్ర కుటుంబ సర్వే ను అధికారులు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సూచించారు. స్థానిక మండల కేంద్రంలోని ప్రజా పరిషత్తు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర కుటుంబ సర్వే పై అంగన్వాడీ ఆశ వర్కర్ పంచాయతీ సెక్రటరీ లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ యజమానితో పాటు ఇంట్లో వారి వివరాలు పక్కాగా నమోదు చేయాలని గ్రామాల్లో అధికారులు ఇచ్చిన మ్యాప్ ఆధారితంగా నాలుగు జోన్ లుగా విభజించి అధికారులు సమన్వయంతో సమగ్ర కుటుంబ సర్వే పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి అధికారి 150 నుండి 200 వరకు కుటుంబ సర్వే వివరాలను సేకరించాలని, సర్వే అయిన ప్రతి ఇంటికి ఖచ్చితంగా స్టిక్కర్ అతికించాలని తెలిపారు. నవంబర్ 1 నుండి ప్రతి ఒక్కరు గ్రౌండ్ లెవెల్ లో సర్వే ని ప్రారంభించాలని ఆదేశించారు. సమగ్ర కుటుంబ దరఖాస్తు పత్రంలో 56 ప్రశ్నలతో కూడిన పత్రం ఉంటుందని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇచ్చిన బుక్లెట్ ఆధారంగా కోడ్ పద్ధతిలో కుటుంబ నిర్ధారణ వివరాలు నమోదు చేయాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. సీరియల్ నెంబర్ ఆధారితంగా గ్రామంలోని వార్డును ఏరియా ను ఎంపిక చేసుకొని నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు వంటి పత్రాలను దగ్గర ఉంచుకునే లా ప్రచారం చేయాలని అన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారం లోని అంశాలను జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకో కూడదని తెలిపారు. రోజు వారి సర్వే నివేదికను జిల్లా వారీగా ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్ జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్ తహసిల్దార్ ఎంపీడీవో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర

# యువజన ఉపాధ్యక్షుడిగా పెంట బాలరాజు నేత

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబరు 30:** తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడిగా యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన పెంట బాలరాజు నేతను రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ బుధవారం నియమించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఉన్న పద్మశాలి చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించడం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. తెలంగాణ చేనేత ఐక్య వేదికలో గత కార్య వర్గంలో రాష్ట్ర మీడియా కార్యదర్శిగా కొనసాగుతూ పద్మశాలి చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ చేనేత ఐక్యవేదిక నిర్వహించే సభలు సమావేశాల్లో చురుకుగా పాల్గొంటానని పద్మశాలి జాతి చేనేత కార్మికుల సంక్షేమం కోసం పాటు పడతానని పేర్కొన్నారు. పూర్తి నమ్మకంతో అప్ప చెప్పిన బాధ్యతను నిర్వీర్యం కాకుండా బాధ్యతగా ఉంటూ చేనేత లకు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలి కులంలో చాలామంది నిరుద్యోగ యువతి యువకులు ఉన్నారని వారికి ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగ ఉపాధి కల్పించే దిశగా ప్రయత్నిస్తానని ప్రకటించారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ప్రజా సమస్యలపై పోరాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నేత శంభీర్ పూర్ క్రిష్ణ

విద్యుత్ చార్జీల పెంపును ఈఆర్సి తిరస్కరించడం లో కీలకపాత్ర పోషించిన బిఆర్ఎస్...

గండి మైసమ్మ లోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు....





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 30:** విద్యుత్ చార్జీల పెంపు ప్రతి పాదనను విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) తిరస్కరించినందుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీర్ పూర్ రాజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదేశాల మేరకు గండి మైసమ్మ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలలో ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి పాల్గొని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నేత శంభీర్ పూర్ క్రిష్ణ అనంతరం మిఠాయిలను తినిపించుకుంటూ సంబురాలు నిర్వహించారు ఈ సంధర్భంగా ప్రజాప్రతినిధులు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయాలు పేద ప్రజలను మరింత పేదరికంలో కి నెట్టకుండా ఉండాలే కానీ ప్రజలు ఏమై పోతే మాకేంటి అనేలా ఉండకూడదని అన్నారు. విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనల్లో భాగంగా దాదాపు 18,500 కోట్ల భారాన్ని ప్రజలపై మోపాలని విద్యుత్తు నియంత్రణ మండలికి సిఫారసు చేయడం హేయమైన చర్య అని అన్నారు. కానీ బిఆర్ఎస్ పార్టీ ఈ సిఫారసులను ప్రజా భిప్రాయ సేకరణలో తీవ్రంగా వ్యతిరేకించిందని సామాన్యుడిపై మోయలేని భారాన్ని మోపేందుకు రాష్ట్ర ప్రభుత్వ సిఫారసులను బిజెపి పార్టీ ఏ రోజు కూడా వ్యతిరేకించలేదని పేద ప్రజల పక్షాన పోరాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్ మాత్రమే నని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు మంత్రి సత్యనారాయణ కొలుకుల జగన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి బౌరంపేట్ పీఏసీ ఎస్ ఛైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి నిజాంపేట కార్పొరేటర్ లు సుజాత బాలాజీ నాయక్ దుండిగల్ వైస్ చైర్మన్ పద్మారావు డివిజన్ అధ్యక్షులు కౌన్సిలర్ లు వార్డు అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ది మాస్టర్ మైండ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు దీపావళి సంబరాలు








**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి అక్టోబరు 30:** దివాలి పండుగ పురస్కరించుకుని సంగారెడ్డి పట్టణంలో ద మాస్టర్ మైండ్ పాఠశాలలో దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు పాఠశాల ప్రిన్సిపాల్ శేశాంత్ ఆధ్వర్యంలో పాఠశాలకు చెందిన విద్యార్థులు సాంప్రదాయ బద్ధమైన దుస్తులు ధరించి ఎంతో ఆసక్తిగా వేడుకల్లో పాల్గొన్నారు ఉదయం క్లాసులు ముగించుకుని విద్యార్థినులు మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు విద్యార్థులు టపాకాయలు కాలుస్తూ బాన సంచాలు పేలుస్తూ సంతోషంతో గడిపారు పిల్లలతో డ్యాన్స్ ప్రోగ్రాంలు చేయించి పిల్లలను ఆనందపరిచారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శేశాంత్ ఉపాధ్యాయులు స్వప్న అనూష సానియా అర్చన భాగ్య లక్ష్మి పూజ దీపిక శోభ రాణి సరస్వతి శాలిని కవిత మాధవి లత మానస శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## కాకతీయ యూనివర్సిటీ నూతన వైస్ ఛాన్సలర్ ప్రతాప్ రెడ్డి ని సన్మానించిన ప్రిన్సిపాల్



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 30:** నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మిల్లం నవీన్ కాకతీయ విశ్వ విద్యాలయ నూతన వైస్ ఛాన్సలర్ గా నియమితులైన ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి ని బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి పూల మొక్క అందించారు. ఈ కార్యక్రమంలో డా. బైరి సత్యనారాయణ, డా. ఎం. సోమయ్య డా. ఎం. రాంబాబు ఎస్. కమలాకర్ ఆర్. గణేష్ ఆర్. రుద్రాణి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## దళారులకు అమ్మ వద్దు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

పిఎ సిఎస్ చైర్మన్ బద్దం అంజిరెడ్డి





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 30:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సిర్పూర్ చైర్మన్ బద్దం అంజి రెడ్డి అన్నారు. మండలంలోని పిఎసిఎస్ పరిధిలో గల సిర్పూర్ మొగిలిపేట నడికుడ నడికుడ పల్లె లక్ష్మీ పూర్ మొదలగు గ్రామాల్లో బుదవారం రోజున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ బద్దం అంజిరెడ్డి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దూలూరి సుధాకర్ డైరెక్టర్లు శ్రీనివాస్ ప్రవీణ్ రవి దమ్మయ్య లక్ష్మి గంగరాజం సంపత్ స్వామి మాసుల చిన్నయ్య మల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నైనేని రాజేందర్ నల్ల శ్రీనివాస్ రైతులు అశోక్ రాజేందర్ లింగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిపేట నడికుడ ఇరు గ్రామాల సరిహద్దు వివాదాన్ని పరిష్కరించండి

ఆర్డిఓ కు వినతిపత్రం అందించిన మొగిలిపేట గ్రామస్థులు



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 30:** మొగిలిపేట నడికుడ గ్రామాల సరిహద్దు వివాదాన్ని వీలైనంత తొందరగా పరిష్కరించాలని మొగిలిపేట గ్రామస్థులు ఆర్డిఓ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని మొగిలిపేట - నడికుడ గ్రామాల సరిహద్దు విషయమై గత కొన్ని రోజులుగా చర్చలు నడుస్తుండగా పలు మార్లు తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై బుదవారం రోజున మొగిలిపేట గ్రామస్థులు పండిన వరి ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు గ్రామ సరిహద్దులో గల భూమిని చదును చేసుకునే క్రమంలో పక్క గ్రామమైన నడికుడ గ్రామస్థులు అట్టి స్థలం మా గ్రామ సరిహద్దులోని ది అది పశువులు మేపుకునేందుకు అట్టి స్థలాన్ని వదులుకున్నామని అడ్డుకున్నారు. ఇది ఇలాగే కొనసాగితే రెండు గ్రామాల మధ్య వివాదాలు మరింత జటిలమౌతాయని ఇట్టి సమస్యను సాధ్యమైనంత తొందరగా సామరస్యంగా పరిష్కరించాలని లేదా రోడ్డుపై ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో మొగిలిపేట గ్రామస్థులు మహబూబ్ ఖాన్ ఒసా లింగన్న దూలూరి ప్రభాకర్ వంగ మహిపాల్ గోల్కొండ గంగారెడ్డి నిమ్మల నర్సారెడ్డి దండవేని నర్సయ్య మాసుల ఇన్నయ్య కట్కం రాజన్న ఏదులాపురం నరేష్ తదితరులున్నారు.

## వేంపల్లి లో అనుమానం తో భార్య సునిత ను హత్య చేసిన భర్త వెలుమల రమేష్





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 30:** అనుమానంతో భార్య వెలుమల సునిత ను హత్య చేసిన సంఘటన మండలంలోని వేంపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వేంపల్లి గ్రామానికి చెందిన వెలుమల రమేష్ (35) కి అల్లీ పూర్ గ్రామానికి చెందిన సునీత (26) తో 2015 లో వివాహం జరిగింది. కాగా వీరికి ఒక కుమారుడు జయసూర్య (8) ఒక కుమార్తె ఆద్య (6) ఉన్నారు. రమేష్ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశానికి వెళ్లి నెల రోజుల క్రితం స్వగ్రామానికి తిరిగివచ్చాడు.వచ్చినప్పటి నుండి భార్య వేరే వారితో అక్రమ సంబంధం పెట్టుకుందని అనుమానం పెంచుకొని తరచూ గొడవలు పడుతు కొట్టేవాడు. ఇదే క్రమంలో బుదవారం రోజున ఉదయం గొడవ జరగగా ముక్కుపై ఎడమ కన్నుపై కొడుతూ గొంతు నులిమి చంపినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. మృతురాలి తండ్రి మందుల గంగా రాజం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. సంఘటన స్థలాన్ని ఎస్సై తో పాటు మెట్ పల్లి డీఎస్పీ ఉమా మహేశ్వర రావు కోరుట్ల సిఐ సురేష్ బాబు పరిశీలించారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన గ్రామస్థులు**



**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబరు 30:** వనపర్తి జిల్లా మదనాపురం మండలం కొన్నూర్ పెద్ద తండా కు చెందిన వెంకటేష్ నాయక్ అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు గ్రామ ప్రజలందరూ కలిసి వారికి తోచిన విధంగా ప్రతి ఒక్కరు సాయం చేశారు. గ్రామ ప్రజలు చేసిన ఆర్థిక సాయం మొత్తం రూ.22,500 వేల రూపాయలు మృతుని కుటుంబానికి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అందజేశారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి గ్రామ ప్రజలు అందరు కలిసి ధైర్యం చెప్పారు.

## హిందూ దేవాలయాల పరిరక్షణే ధ్యేయం

**హైందవ సంఘాల జాతీయ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి**



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబరు 30:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట ప్రాంతానికి చెందిన కట్టెగొమ్ముల రవీందర్ రెడ్డి హైందవ సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ నూతన జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆలేరు శ్రీరామ్ సేన అధ్యక్షుడు మైదం భాస్కర్ నేతృత్వంలో బుధవారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ దేవాలయాల పరిరక్షణే ధ్యేయంగా నిరంతరం పాటు పడతానన్నారు. హిందువులందరూ దేవీ దేవతల దగ్గర హలాల్ ను నిషేధించి జట్కా పద్ధతిని కొనసాగించాలని కోరారు. హిందూ విగ్రహాలపై దాడులకు పాల్పడుతున్న దుండగులను శిక్షించే విధంగా కేంద్రంతో పాటు అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి దేవాలయం దగ్గర సెక్యూరిటీని పెంచాలని డిమాండ్ చేశారు. హలాల్ ఉన్న ప్రోడక్టు లను హిందువులందరూ బహిష్కరించాలన్నారు. పండుగలకు సామాగ్రిని హిందూ బంధువుల దగ్గరే కొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ మండల సంయోజక్ ప్యారపు శివ శ్రీరామ్ సేన ప్రధాన కార్యదర్శి పేరపు ఆనంద్ హిందూ దేవాలయ పరిరక్షణ సమితి జిల్లా కార్యదర్శి కుండే గణేష్ శివాజీ సేన కన్వీనర్ పాశికంటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి..

**మన తెలంగాణ లోనూ చీకట్లు తొలగి మళ్లీ అభివృద్ధి వెల్లి విరియాలి..**

**ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవ రెడ్డి..**



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 30:** చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని దీపాల కాంతుల వలె తెలంగాణ లోని ప్రతి ఇంటా వెలుగులతో నిండాలని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరికీ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామన్నారు. నరకాసుర వధతో దీపావళి పండుగ జరిగినట్లు.. మన తెలంగాణ లోనూ చీకట్లు తొలగి మళ్లీ అభివృద్ధి తో వెల్లి విరియాలన్నారు. అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించి బంగారు తెలంగాణ సాధనలో నూతనోత్తేజం తో ముందడుగు వేయాలన్నారు. అలాగే బాణసంచా పేల్చే టప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## బీసీ సంఘం నర్సంపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి గా కోడి అశోక్ కుమార్ యాదవ్



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 30:** నర్సంపేట నియోజకవర్గం ఖానా పురం మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన కోడి అశోక్ కుమార్ యాదవ్ ను బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి గా నియమిస్తున్నట్లు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కోడి అశోక్ కుమార్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కోడి అశోక్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కుల వృత్తులు గా వేరైనా బీసీ లుగా మనమంతా ఒక్కటేననే నినాదంతో ఐక్యంగా ఒక్కటి కావడం కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు. అదే విధంగా నాపై నమ్మకంతో నియోజకవర్గ అధికార ప్రతినిధి గా నియమించిన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నియోజకవర్గ ఇంచార్జి ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు నాకు సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి నందగిరి రజనీకాంత్, ఖానా పురం మండల అధ్యక్షుడు గంద్రాతి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో పూర్తి గా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 30:** పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆశీస్సులతో మాజీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చొరవతో నర్సంపేట లో చరిత్రలో నిలిచి పోయే విధంగా మెడికల్ కళాశాల జిల్లా హాస్పిటల్ దయాలసిస్ సెంటర్, బ్లడ్ బ్యాంక్ టీ డయాగ్నోస్టిక్స్ ఆర్టిపిసియర్ సెంటర్ ఆక్సిజన్ సెంటర్ లాంటి ఎన్నో అత్యాధునిక వైద్య సేవలు అందించమన్నారు. అలాగే గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం కొరకు 58 పల్లె దవాఖాన లు నిర్మించడం జరిగిందని నేడు ప్రభుత్వ హాస్పిటల్ ను పేద ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకున్నా నాథుడే లేడు అని అన్నారు. పెద్దాసుపత్రి తో మెరుగైన వైద్యం లభిస్తుంది అని అనుకున్న ప్రజలకు నేడు నిరాశే మిగిలిందని ఆందోళన వ్యక్తం చేశారు. పెద్దాసుపత్రి లో మందుల కొరతతో పేదల ప్రాణం గాలిలో దీపంగా మారిందని విమర్శించారు. రాష్ట్ర స్థాయిలో హెల్త్ హబ్ గా తీర్చిదిద్ద బడిన నర్సంపేట నేడు పేద ప్రజలకు వైద్య సేవలను అందించడంలో గెలిచిన ప్రజా ప్రతినిధులు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నట్లు గా ఉందనిపిస్తోందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీద జిల్లా ఆసుపత్రి, మెడికల్ కళాశాల ప్రారంభించడం జరిగింది. ప్రారంభోత్సవం ఆరంభ వేడుకగా మిగిలి పోయిందన్నారు. నేడు ఆసుపత్రిలో మందు బిల్లలకు ఐవి సెట్లు కరువైనవి పాము కుట్టినా తేలు కుట్టినా సూదులు మందులు అందుబాటులో లేకపోవడం ప్రభుత్వ వైఖరి ప్రజల పట్ల ఎలా ఉందో తెలుస్తుందని విమర్శించారు. నార్మల్ డెలివరీ లు చేయడంలో జాతీయ రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన ఆసుపత్రి నేడు సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధుల బారినపడి వచ్చిన రోగులకు బెడ్లు కరువయ్యాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్ళండి అని చెప్పి పంపిస్తున్నారు చిన్నపిల్లలకు సిరప్ లు కావాలన్నా కూడా బయటికి పంపిస్తున్నారన్నారు.

కరోనా కష్ట కాలంలో కూడా ఆక్సిజన్ రెమిడీసీవియర్ అందించిన హాస్పిటల్ నేడు ఎర్రగోళి పచ్చ గోలి కోసం ఎదురుచూస్తుంది. కేసిఆర్ ప్రభుత్వంలో వందల కోట్లతో నర్సంపేట హెల్త్ హబ్ గా తీర్చిదిద్దడం జరిగిందని గుర్తు చేశారు. కేసీఆర్ కిట్టు న్యూట్రిషన్ కిట్టు తో వేలాది మంది పేద గర్భిణి మహిళలకు పురుడు పోసిన ఆసుపత్రి ఆనాడు నర్సంపేటకు వచ్చిన పేరు ఖ్యాతి ఇప్పుడు దెబ్బతింటుందని ఆరోగ్యం అనేది కనుమరుగైపోయింది కాంగ్రెస్ ను నమ్మితే అనారోగ్యమే అని దుయ్యబట్టారు. ఎర్ర గోలి పచ్చ గోలి కి దిక్కులేదు సాధారణ ప్రజలకు హాస్పటల్ కి వచ్చే పేద ప్రజలకు ఇన్ పేషంట్ ఐపి అవుట్ పేషంట్ ఓపీ నిర్వహించడంలో విఫలమైనట్లు గా స్వయంగా అధికారులు తెలియజేస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అవగతమవుతుందన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో అధికారులు కానీ గెలిచిన ప్రజా ప్రతినిధులు సమీక్షా సమావేశం నిర్వహించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.

# అపార్ రిజిస్ట్రేషన్ లలో సమస్యలు.. ఆ ఒక్క సర్టిఫికేట్ ఉంటే చాలు

**షణ్ముఖ వెలుగు ముధోల్ ప్రతినిధి అక్టోబరు 30:** దేశంలో ఉన్న పౌరులందరికీ ప్రధాన గుర్తింపు కార్డు గా ఆధార్ ఉన్నట్లే.. ఒక దేశం, ఒక స్టూడెంట్ కార్డు పేరుతో కేంద్రం అపార్ (అపార్ )ను తీసుకొచ్చింది. జాతీయ నూతన విద్యావిధానం 2020లో కేంద్రం తీసుకొచ్చిన ఈ ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రేషన్ లలో విద్యార్థులకు పలు సమస్యలు వస్తున్నాయి. అందుకు కారణం పుట్టినప్పటి వివరాలు.. ఆధార్ లో ఉన్న వివరాలు తప్పుగా ఉండటమే. అపార్ నమోదు సమయంలో ఆధార్ కార్డు వాడటంతో.. వాటిలో పేరు, పుట్టినతేదీ, తండ్రి పేర్లు, అడ్మిషన్ రిజిస్టర్, యూ డైస్ లతో వేర్వేరుగా ఉండటంతో సమస్యలు వస్తున్నాయి.

విద్యార్థులు ఆధార్ కార్డులో సమస్యల్ని సరి చేసుకునేందుకు అక్టోబర్ 22 నుంచి 25 వరకూ ఆధార్ కరెక్షన్స్ నిర్వహించారు. కానీ అక్కడ చిన్న చిన్న సమస్యలను మాత్రమే సరిచేశారు. డేట్ ఆఫ్ బర్త్ తండ్రి పేరు మార్పు వంటి వాటికి బర్త్ సర్టిఫికేట్ తప్పనిసరిగా అడుగుతున్నారు. స్కూల్ స్టడీ సర్టిఫికేట్, గెజిటెడ్ సైన్ ఉన్నా అంగీకరించకపోవడంతో గ్రామాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. 1-10 తరగతుల విద్యార్థులు సుమారు లక్షల పై చిలుకు ఉండగా వారిలో సగానికి పైబడి గ్రామీణ విద్యార్థులే ఉన్నారు. అధికారులు అడిగినవి తీసుకురావడంలో తల్లిదండ్రులు విఫలమవుతున్నారు. వారు నిరక్షరాస్యులు కావడమే ఇందుకు ప్రధాన కారణం.

ఇంటిపేరు మార్చాలన్నా, పుట్టిన తేదీ మార్చాలన్నా బర్త్ సర్టిఫికేట్ కంపల్సరీ అప్పటికప్పుడు అది కావాలంటే దొరకదు. కాబట్టి అపార్ లో నమోదు చేసుకునే విద్యార్థులు.. ఆధార్ లో స్కూల్ డేటా లో ఉన్న వివరాలన్నీ సేమ్ టు సేమ్ ఉన్నాయో లేదో చూసుకోండి. ఇంటిపేరు, పుట్టినతేదీ, తండ్రి పేరు వంటివి తప్పుగా ఉంటే.. ముందే డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్ తో ఆధార్ లో మార్పులు చేయించుకోండి. ఇంటి దగ్గరే ప్రసవం జరిగిన తల్లిదండ్రులు కూడా ఈ విషయాన్ని గమనించాల్సిన అవసరం ఉంది. అపార్ అధికారిక వెబ్ సైట్ ఇచ్చిన సమాచారం ప్రకారం దేశంలో ఇప్పటి వరకూ 34 కోట్ల మంది స్కూల్, కాలేజీల విద్యార్థులు రిజిస్టర్ అయ్యారు.

# శ్రీ అక్షర విద్యార్థుల క్షేత్ర స్థాయి పర్యటన




**షణ్ముఖ వెలుగు ముధోల్ ప్రతినిధి అక్టోబరు 30:** ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ అక్షర విద్యార్థులు ఆరవ తరగతి కి చెందిన విద్యార్థులు పాఠ్యాంశంలో భాగంగా బుధవారం క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తపాలా శాఖ- ప్రభుత్వ ఆసుపత్రి-పోలీస్ స్టేషన్ ను సందర్శించి ప్రభుత్వం ప్రజల పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలు, ప్రభుత్వం ప్రజల పట్ల అందుబాటులో ఎలా ఉంటుంది అనే విషయంపై క్షేత్ర పర్యటన చేయడం జరిగింది. సాంఘిక శాస్త్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం అను పాఠ్యాంశం లోని అంశాలను తెలుసుకోవడానికి ప్రత్యక్షంగా పర్యటించడం తో ప్రభుత్వం ప్రజల కోసం వివిధ రకాల శాఖల ద్వారా ఏ రకంగా అందుబాటులో ఉందో విషయాన్ని సంబంధిత శాఖల అధికారులు మా విద్యార్థులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. తపాల శాఖ ద్వారా ప్రజలకు ఏ రకమైన ఉపయోగాలు ఉంటాయో వాటి గురించి పి. గంగయ్య పంకజ్ క్లుప్తంగా వివరించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు తదితర విషయాల గురించి రక్త పరీక్ష నమూనాలను వైద్యులు డాక్టర్ సువర్ధన్ విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా ముధోల్ పోలీస్ స్టేషన్ లో పోలీసులు ప్రజల పట్ల ఏ రకంగా అందుబాటులో ఉంటారు, రక్షణ పట్ల ఏ రకంగా చర్యలు వ్యక్తి ఫిర్యాదు ఎలా చేయాలి, కొత్త టెక్నాలజీని ఏ విధంగా ఉపయోగిస్తున్నారు అనే విషయాలను అక్కడి పోలీస్ అధికారులు ఎస్సై సాయి కిరణ్, షీ టీం గంగా మణి లు విద్యార్థులకు క్లుప్తంగా వివరించడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు ఇస్తూ వారి యొక్క బాధ్యతలను గుర్తు చేసి విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది. అనంతరం ప్రధాన వీధుల్లో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్- భగత్ సింగ్ యొక్క విగ్రహాలను సందర్శించి వారు దేశానికి చేసిన ఎనలేని సేవలు గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సుభాష్ అకాడమిక్ ఇంచార్జ్ స్వప్నగంధ శర్మ మధు షిండే ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాలల్లో ఒక హెడ్ మాస్టర్ ఐదుగురు ఉపాధ్యాయులు పాటర్న్ అమలు చేయాలి

**-రావి కంటి పవన్ కుమార్ అసోసియేట్ ప్రెసిడెంట్**

**తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్**



**షణ్ముఖ వెలుగు తెలంగాణ స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు అక్టోబరు 30:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో ఒక హెడ్ మాస్టర్ ఐదుగురు ఉపాధ్యాయుల (1o5) పాటర్న్ అమలు చేయాలని 'తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్' అసోసియేట్ ప్రెసిడెంట్ రావి కంటి పవన్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో కాలం చెల్లిన అశాస్త్రీయమైన ఉపాధ్యాయ- విద్యార్థి నిష్పత్తి కి చరమగీతం పాడి,ప్రాథమిక విద్యను కాపాడాలని పవన్ కుమార్ అన్నారు.1964 లో ఏర్పాటు చేసిన కొఠారి కమిషన్ భారత విద్యా వ్యవస్థలోని లోపాలను సరిదిద్ది, ఉత్తమ విద్యా విధానాన్ని అందించాలని సూచించిందని అంతేకాకుండా కొఠారీ కమిషన్ ఉపాధ్యాయులకు అనుకూలమైన తగిన సేవా పరిస్థితులను అందించడానికి ఆ ఫలితాలను నిర్వహించడానికి మరియు ప్రచురించడానికి వారికి అవసరమైన స్వేచ్ఛను అందించాలని సిఫార్సు చేసిందని కనుక ప్రభుత్వం ప్రాథమిక విద్య ప్రాధాన్యతను గుర్తించి ప్రాథమిక పాఠశాలల్లో తరగతి కి ఒక టీచర్ ను నియమించాలని తద్వారా ప్రాథమిక విద్యను కాపాడాలని రావి కంటి పవన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్ష%ఉ% కార్యదర్శులు తుంగూరి సురేష్ గుర్రం శ్రీనివాస్ గౌడ్ విజయానందరావు తూడూరి సతీష్ గౌడ్, గంగుల రణధీర్ కోరుట్ల రాజ్ కుమార్ మంచి కట్ల లక్ష్మీకాంతం సిరాజ్ కోటగిరి హరీష్, గుండ శ్రీనివాస్ సమియోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో

# అండర్ 14, అండర్ 17 చదరంగం పోటీలు

**షణ్ముఖ వెలుగు క్యాతన పల్లి మున్సిపాలిటీ ప్రతినిధి అక్టోబరు 30**: నవంబరు 5 వ తేదీ మంగళవారం రోజున స్థానిక మందమర్రి బుడుదగూడెం లోని" లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల"లో "నల్లుల శివ మందమర్రి" సౌజన్యంతో అండర్-14 అండర్-17 చదరంగం పోటీలు బాల బాలికలకు నిర్వహిస్తున్నారు. ఈ చెస్ ఎంపిక పోటీలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా చెస్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్నారు. ఈ చెస్ సెలెక్షన్ విధానం, ఈ పోటీలు స్విస్ లీగ్ పద్ధతి లో జరుగుతాయి అండర్ 14 , అండర్-17 విభాగం నుండి ఐదుగురు క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుంది. ఇందులో గెలుపొందిన చెస్ క్రీడాకారులు రాష్ట్ర స్థాయి లో ఆడటానికి



అర్హులు జిల్లా స్థాయి లో సెలెక్ట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో అయినా చెస్ క్రీడాకారులు ఈ జోనల్ స్థాయి టోర్నమెంట్ లో పాల్గొంటారు. ఇట్టి క్రీడాకారులు తమ వెంట బోనఫైడ్ ఆధార్ అలాగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అర్హత పత్రాలు నాలుగు సెట్లు తీసుకోని రావాల్సి ఉంటుంది. ఈ టోర్నమెంట్ లో పాల్గొనే ప్రతి చెస్ క్రీడాకారులకు " ఉచిత భోజన" సదుపాయం కలదు అలాగే చెస్ సెట్స్ ఎవరు కూడా తీసుకోని రాకూడదు, అందరికి చెస్ బోర్డ్ లు ఏర్పాటు చేయండం జరుగుతుంది. పూర్తి వివరాలకు చీఫ్ ఆర్బిటర్ అంబాల కల్పన ఫోన్ నంబర్ 8978146456 నందు సంప్రదించ గలరు.

## ఎంపీడీవో కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వేపై శిక్షణ

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి అక్టోబరు 30:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల (సమగ్ర కుటుంబ ) సర్వే పై అడ్డ గూడూరు ఎంపీడీవో కార్యాలయంలో సర్వే చేసే ఎన్యూమరెటర్లకు మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కృష్ణ ఎంపీడీవో శంకరయ్య సర్వేపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. నవంబరు 1వ తేదీ నుండి 3 తేదీ వరకు సర్వే చేయవలసిన కుటుంబాలను ఫైనల్ చేసి 6 వ తేదీ నుండి సర్వే ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ప్రేమలత సూపరింటెండెంట్ ఎంపిఎస్ఓ అంగన్ వాడి సూపర్ వైజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు



## మోదీ బాటలో బలగాలతో డిఫెన్స్ ప్రముఖుల దీపావళి

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారి 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి సంవత్సర సరిహద్దు జవాన్లతో కలిసి దీపావళి పండుగ చేసుకోవడం, వారిలో నైతిక స్థైరాన్ని మరింత పెంచుతూ వస్తుండటం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది మోదీ బాటలోనే ఆర్మీ ప్రముఖులంతా దేశంలోని పలు సరిహద్దుల్లో విధి నిర్వహణలో ఉన్న సాహస జవాన్లతో దీపావళి వేడుకల్లో పాల్గొంటున్నారు. డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్ ఈసారి పోర్ట్ బ్లెయిర్‌లో అండమాన్ నికోబార్ కమాండ్ దళాలతో కలిసి దీపావళి వేడుకలు జరపుకోనున్నారు. ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అరుణాచల్ ప్రదేశ్‌కు భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి వెళ్లారు. అక్కడే వీరు సరిహద్దు బలగాలతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొంటారు. నేవీ చీఫ్ అడ్మిర్ ద్వినేష్ త్రివేది గుజరాత్‌లోని పోర్‌బందర్ చేరుకున్నారు. అక్కడి నేవీ సిబ్బందితో కలిసి ఆయన దీపావళి వేడుకల్లో పాల్గొంటారు. పాకిస్థాన్ వైపు నుంచి నిషేధిత స్మగ్లింగ్ కార్యకలాపాలను నిరోధించేందుకు ఈ పోర్ట్ చాలా కీలకంగా ఉంది. భారత వాయిసేన చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ ఈసారి జమ్మూకశ్మీర్ సెక్టార్‌లో బలగాలతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొంటున్నారు. ప్రతి దీపావళి పండుగను సరిహద్దుల్లోని ఫ్రంట్ పోస్ట్ బలగాలతో జరుపుకోవడం ప్రధాని పదేళ్లుగా కొనసాగిస్తుండగా, దసరా పర్వదినాన ఆయుధ పూజ నిర్వహించడాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. 2019లో రక్షణ శాఖ మంత్రి ఈ ఆయుధ పూజ ప్రారంభించారు.

# ఆగని బాంబు బెదిరింపుల కాల్స్

**హైదరాబాద్ :** విమానాలకు బాంబు బెదిరింపు ఆగడం లేదు. తాజాగా శంషాబాద్ విమానాశ్రయంలో మూడు విమానల్లో బాంబులు ఉన్నట్టు అధికారులకు బెదిరింపు కాల్స్ వచ్చాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు మూడు విమానాలను ఆపిన అధికారులు తనిఖీలు చేపట్టారు. ఇందులో చెనై వెళ్లెం దుకు రెండు ఇండిగో విమానాలు సిద్ధంగా ఉంటే... ఒకటి చెన్నై నుంచి వచ్చింది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఎయిం లైన్స్, హోటళ్లు, బ్యాంకులు, ఇతర ప్రాంతాలకు బాంబు బెదిరింపు కాల్స్ చేసిన నిందితుడిని మంగళవారం అరెస్టు చేశారు పోలీసులు. చాలా రోజులుగా విమానయాన సంస్థలు, హోటళ్ళు, బ్యాంకులకు కాల్స్ చేసి బాంబులు పెట్టామంటూ బెదిరించే వాడని తేల్చారు. నిందితుడు 35 ఏళ్ల జగదీష్ అనే రచయితగా గుర్తించారు. వివిధ సంస్థలకు పంపిన వరుస ఇమెయిల్‌లు జగదీష్ నుంచి వచ్చినట్టు నిర్ధారించారు. ఈ వ్యక్తి తీవ్రవాదంపై ఓ పుస్తకాన్ని రాశారు. ఇప్పటికే ? కేసులో 2021లో అరెస్టు కూడా అయ్యాడు. మూడు రోజుల క్రితం ఇలాంటి బెదిరింపులకు దిగుతున్నాడనే 25 ఏళ్ల యువకుడిని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇప్పుడు మహారాష్ట్రంలో మరో వ్యక్తిని అరెస్టు చేశారు. ఢిల్లీలో అరెస్టు అయిన వ్యక్తి నకిలీ బెదిరింపులకు పాల్పడినట్లు అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ఆ వ్యక్తిని రాజపురికి చెందిన శుభం ఉపాధ్యాయ్‌గా గుర్తించినట్లు సమాచారం. ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్‌లో 4 విమానాలను పేల్చివేస్తానని అక్టోబర్ 16న బెదిరించిన ఓ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని బెదిరింపుల కారణంగా విమానాలు ఆలస్యంగా నడిచాయి. మరికొన్ని రద్దు అయ్యాయి.గత కొన్ని నెలలుగా దేశవ్యాప్తంగా విమానాలు, పాఠశాలలు, మాల్స్, ఆసుపత్రులు, బ్యాంకులు, ఇతర బహిరంగ ప్రదేశాలకు బాంబు బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా తిరుపతిలోని పలు హోటల్స్‌కి కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో అర్ధరాత్రివేళ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ




బెదిరింపులు బూటకమని తేలింది. ఎటువంటి స్పష్టమైన ఆధారాలు లేకుండా వివిధ సోర్స్ నుంచి బెదిరింపులు కాల్స్ వస్తున్నాయి. చాలా వరకు ఇవి బూటకం అని తెలిసినప్పటికీ అధికారులు రిస్క్ తీసుకోలేకపోతున్నారు. అందుకే బెదిరింపు కాల్స్ వచ్చినప్పటికీ లైట్ తీసుకోకుండా తనిఖీలు చేస్తున్నారు.

**విశాఖపట్టణంలోనూ...**


చెన్నై, విశాఖ, బెంగళూరు, విశాఖ మధ్య సర్వీసులు నిర్వహించే 6ఇ917 ? ఓంం, 6ఇ969 -ఃఒఖీ ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ వచ్చాయి. ఈ విమానాల్లో బాంబులు అమర్చినట్లు సందేశం రావడంతో అప్రమత్తమైన ఎయిర్ లైన్స్ అధికారులు. స్టేషన్ మేనేజర్ కు సమాచారం అందించగా? ఎయిర్‌పోర్ట్ లో విమానాన్ని నిలిపి వేసి? ప్రయాణికుల్ని దింపివేశారు. భద్రతా సిబ్బంది పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించారు. మధ్య కాలంలో తరచూ ఇలాంటి మెయిల్స్, ఫోన్ కాల్స్ వస్తుండగా.. ప్రస్తుత బెదిరింపు ఆడమ్ లామ్‌జా 202 అనే 'ఎక్స్' ఖాతా నుంచి వచ్చినట్లుగా పోలీసులు వెల్లడించారు. ఇండిగో ఎయిర్‌లైన్స్ స్టేషన్ మేనేజర్ కు సాయంత్రం 05:36 గంటలకు ఈ మెసేజ్ వచ్చినట్లు తెలిపారు. మరో విమానాన్ని వైజాగ్ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేసి వెంటనే విమానాలను ఐసోలేషన్-బే కు మార్చిన సిబ్బంది.. అందులోనూ తనిఖీలు నిర్వహించారు.ఘటనలపై స్పందించిన ఓ ఎయిర్ పోర్ట్ అధికారి.. ఒక్కరోజులోనే భారత్ లోని వేరేవేరు విమాన సర్వీసులకు 62 బెదిరింపు కాల్స్ వచ్చినట్లు వెల్లడించారు. అయితే.. అవ్వన్నీ నకిలీవిగా గుర్తించారు. ప్రతీ హెచ్చరికనూ పరిగణలోకి తీసుకుని భద్రతా తనిఖీలు చేపట్టినట్లు వెల్లడించారు. వాస్తవానికి విమాన సర్వీసుల నిర్వహణకు కఠినమైన నిబంధల్ని అమలు చేస్తుంటారు. ఎలాంటి చిన్న పొరబాట్లకు అవకాశం ఇవ్వరు. అందుకే.. ఏవైనా అనుమానాస్పద, బెదిరింపు కాల్స్ వస్తే కచ్చితంగా విమానాల్ని పూర్తిగా తనిఖీలు చేస్తూ ఉంటారు. సాధారణంగా ప్రతీ విమానాన్ని ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయ్యి మరో ప్రయాణానికి సిద్ధమయ్యే సమయంలో పూర్తిస్థాయి భద్రతా తనిఖీలు చేస్తుంటారు. అయినా? ఇలాంటి కాల్స్ నేపథ్యంలో మరింత జాగ్రత్తగా పరిశీలిస్తుంటారు. ఇలాంటి కాల్స్ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని, ప్రోటోకాల్ ప్రకారం అన్ని జాగ్రత్తలు తీసుకున్న తర్వాతనే సర్వీసులు నడిపిస్తున్నామని.. విశాఖ ఎయిర్‌పోర్ట్ మేనేజర్ వెల్లడించారు. అలానే.. తమ సర్వీసులను నమ్మి వచ్చే కస్టమర్లు, తమ సిబ్బందే తమకు ప్రధానమన్న ఇండిగో సర్వీసెస్ అధికారులు.. భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడమని ప్రకటించారుఇటీవల వస్తున్న బెదిరింపు కాల్స్ లో దాదాపు అన్నీ నకిలీగానే గుర్తించారు. అయితే.. ఈ తరహా కాల్స్ అన్నీ వీపీఎన్ (ఎఖఔ) ఉపయోగించి చేస్తుండడం వల్ల.. కాల్స్ చేస్తున్న వ్యక్తుల ఐపీ అడ్రస్ లు, లొకేషన్ వంటి వివరాలను కచ్చితంగా గుర్తించలేకపోతున్నట్లు దర్యాప్తు సంస్థల అధికారులు చెబుతున్నారు. అయినా.. ఇలాంటి ఘట నలను నిరోధించేందుకు అత్యున్నత స్థాయిలో.. వివిధ విభా గాల సమన్వయంతో పనిచేస్తున్నట్లు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం సైతం ఇలాంటి బెదిరింపు కాల్స్ ను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే.. అన్ని సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లకు ప్రత్యేక అడ్వైజరీ జారీ చేసిన కేంద్రం.. నకిలీ సమాచారాన్ని సమర్ధవంతంగా అడ్డుకోవాలని కోరింది.

# ప్రభుత్వ ఉద్యోగులకు యోగి అదిరిపోయే గిఫ్ట్

**లక్నో:** దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చారు. అక్టోబర్ 31వ తేదీన పండుగ సెలవు ఉండగా, అదనంగా నవంబర్ 1వ తేదీని కూడా హాలిడేగా ప్రకటించారు. నవంబర్ 2వ తేదీ శనివారం, 3వ తేదీ ఆదివారం కావడంతో ఉద్యోగులకు వరుసగా నాలుగు రోజులు సెలవు దక్కినట్టు అవుతుంది. ప్రభుత్వ నిర్ణయంతో ఉద్యోగులంతా తమ కుటుంబ సభ్యులతో ఎక్కువ సేపు పండుగ సంబరాల్లో పాలుపంచుకునే అవకాశం కలుగుతుంది. దీపావళి పండుగ సందర్భంగా అదనంగా మరోరోజు సెలవు పొడిగించడంతో ప్రభుత్వ కార్యాలయాలు, సెకండరీ స్కూళ్లన్నీ నవంబర్ 1న మూతపడతాయి. ఈ ఏడాది దీపావళి వేడుకలు అక్టోబర్ 31వ తేదీన మొదలై నవంబర్ 1వ తేదీ సాయంత్రం వరకూ కొనసాగుతాయి. హిందూ ఆధ్యాత్మిక కేంద్రమైన అయోధ్య.. ఫైజాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలోకి వస్తుంది. అయోధ్యలోని భవ్య రామాలయం ఈ ఏడాది మొదట్లో ప్రారంభమైంది. దీపావళి సందర్భంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం బుధవారంనాడు దీపోత్సవ్‌ను ఘనంగా నిర్వహించనుంది. సరయూనది ఒడ్డున 28 లక్షల దీపాలను వెలిగించడం ద్వారా ఈ ఏడాది సరికొత్త గిన్నెస్ రికార్డును నెలకొల్పనుంది.

**ఉత్తరాఖండ్‌లోనూ...**

కాగా, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ బాటలోనే ఉత్తరాఖండ్ ప్రభుత్వం కూడా ఒకరోజు అదనపు హాలిడేను ప్రకటిచింది. నవంబర్ 1న కూడా హాలిడే



ప్రకటించడంతో శని, ఆదివారాలతో కలిసి నాలుగు రోజుల పాటు ప్రభుత్వ ఉద్యోగులకు ఫెస్టివల్ బ్రేక్ లభిస్తుంది.

## అప్పుల బాధ తాళలేక వాగులో పడి ఒకరు మృతి

**షణ్ముఖ వెలుగు బాసర ప్రతినిధి అక్టోబరు 30:** నిర్మల్ జిల్లా ముధోల్ మండలం విట్టోలి తాండా గ్రామానికి చెందిన వాసి రాథోడ్ కైలాస్ ( 45) అప్పుల బాధ తాళలేక బాసర మండలం ఓని-బాసర దారి ప్రక్కన గల వాగులో పడి మృతి చెందినట్లు బాసర ఎస్సై తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గత కొన్ని రోజులుగా అప్పుల బాధతో ఆందోళన చెంది మృతి చెందినట్లు కొడుకు చైతన్య చెప్పిన వివరాల మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.



## రబింద్రా ప్లే స్కూల్ లో ఘనంగా ముందస్తు దీపావళి సంబరాలు



**షణ్ముఖ వెలుగు ముధోల్ ప్రతినిధి అక్టోబరు 30:** మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్రా- ప్లే స్కూల్ లో ముందస్తు దీపావళి పండుగను ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మి మాతా ను దీపాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. దీపావళి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపే పండుగ అని పేర్కొన్నారు అంధకారాన్ని పారద్రోలి వెలుగును నింపే పండుగ దీపావళిని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. దీపావళి పండుగలో ఉత్సాహంగా విద్యార్థులు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆసంవార్ సాయినాథ్ కరస్పాండెంట్ రాజేందర్ డైరెక్టర్ పోతన్న యాదవ్ ప్లే స్కూల్ అకాడమిక్ ఇంచార్జి హేమలత ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.




## మొక్కలే జీవకోటికి ఆధారం

**షణ్ముఖ వెలుగు ముధోల్ ప్రతినిధి అక్టోబరు 30:** మొక్కలే జీవ కోటికి ఆధారమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు బీజేపీ నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ముధోల్ లోని డిగ్రీ కళాశాల ఆవరణలో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని పిలుపునిచ్చారు. మొక్కలే మానవుడికి ఆధారమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించి మొక్కలు నాటి, భావితరాల మనుగడ కోసం మొక్కలను నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సంజీవ్, పీఏసీ ఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు రోళ్ల రమేష్, నాయకులు తాటివార్ రమేష్ ,వరగంటి జీవన్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులున్నారు




## అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తు చేసుకోండి

**షణ్ముఖ వెలుగు ముధోల్ ప్రతినిధి అక్టోబరు 30:** ముధోల్ మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన బాలికల కళాశాలలో అతిథి అధ్యాపకుల కోసం మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ శిరీష పేర్కొన్నారు. పిజిటి భౌతిక శాస్త్రం జె.ల్ గణిత శాస్త్రం పోస్టుల కోసం మహిళా అభ్యర్థులు సంబంధిత పోస్టు గ్రాడ్యుయేషన్ లో 60% ఉత్తీర్ణత ,బి.ఎడ్, టెట్ అర్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. అక్టోబర్ 31 నుండి నవంబర్ 4 తేదీ వరకు టీటీడబ్ల్యూ యుఆర్ జిసి బాలికల కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

## అర్ జి యూ కేటీ వైస్ ఛాన్సలర్ గోవర్ధన్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఉద్యోగులు

**షణ్ముఖ వెలుగు బాసర ప్రతినిధి అక్టోబరు 30 :** నిర్మల్ జిల్లా బాసర ఆర్ జి యు కె టి యూనివర్సిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్.గోవర్ధన్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వైస్ ఛాన్సలర్ కార్యాలయంలో గోవర్ధన్ కు మొక్కను అందజేసి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ గోవర్ధన్ మాట్లాడుతూ క్యాంపస్ లో ఉన్న ఉద్యోగులు సిబ్బంది అందరం కలిసి పని చేద్దామని అన్నారు.ట్రిపుల్ ఐటీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు యూనివర్సిటీ క్యాంపస్ లో మంచి అహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో నవకాంత్ వాసు శైలేష్ శ్రీనివాస్ పద్మారావు మధు రవి తదితరులు పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com